APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'

### ఇంటిపై జాతాయ జెండాను ఆవిష్కరించిన రామచంద్రారవు

హైదరాబాద్,ఆగస్ట్10నీలగిరి వార్త

'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ..14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామని.. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. రాబోయే ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. ...మిగతా 2 లో...



## పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు

# సాగర్‌లో ముగిసిన వరుణయాగం.

నాగార్జునసాగర్,ఆగస్ట్10(నీలగిరి వార్త

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు , వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు , రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ.. ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నారు.



## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

### కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

న్యూఢిల్లీ,ఆగస్ట్10నీలగిరి వార్త

దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారి తో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ...మిగతా 2 లో...

## బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

- రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది
- స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న
- సచివాలయం ఎదురుగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్10నీలగిరి వార్త

తెలంగాణలో బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిం చేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచే యాల్సిన అవ సరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. ...మిగతా 2 లో...

## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

- అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు
- హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఆగస్ట్10నీలగిరి వార్త :

పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది.

...మిగతా 2 లో...




## మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

- నాదర్‌గుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా
- మీడియాతో చిట్‌చాట్‌లో రాంచంద్రరావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్10నీలగిరి వార్త

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసార్ హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహిం చిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. కోర్ట్‌ను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

## భూభారతితో రైతులకు భరోసా కల్పించిన ప్రజాప్రభుత్వం



### ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఎక్కడా కార్యాలయ భవనాల నిర్మాణమేదీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పొంగులేటి హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ప్రారంభం

## హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ,ఆగస్ట్10నీలగిరి వార్త

మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు విప్లవాత్మక నిర్ణయం

### సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి,ఆగస్ట్10నీలగిరి వార్త

: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గొప్ప ముందడుగని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ...మిగతా 2 లో...

## మనం మనబడి ఫౌండేషన్ నిర్మాణ సారథ్యంలో లోకసాని మోహన్ రెడ్డి కళావేదిక నిర్మాణం

మనం మనబడి ఫౌండేషన్ను అభినందించిన లోకసాని శ్రీనివాస్ రెడ్డి

### మనం మనబడి ఫౌండేషన్ పడమటపల్లి పాఠశాల అభివృద్ధికి ఎనలేని సేవలు

### కీర్తిశేషులు లోకసాని మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం పడమటిపల్లి జడ్పీహెచ్ఎస్ లో కళావేదిక నిర్మాణం

దేవరకొండ నీలగిరి వార్త

మనం మనబడి ఫౌండేషన్ పడమటపల్లి నిర్మాణ సారథ్యంలో కొమ్మేపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు లోకసాని మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు లోకసాని శ్రీనివాసరెడ్డి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల ఆగస్టు 15న నిర్మాణం చేసి ప్రారంభిస్తున్నట్లు మనం మనబడి ఫౌండేషన్ పడమటపల్లి అధ్యక్షులు సూరపల్లి వెంకట్ ,కోశాధికారి లయన్ నల్ల మాద నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులు సభ్యులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోశాధికారి నల్లమాద నారాయణరెడ్డి చొరవతో అమెరికాలో స్థిరపడినటువంటి లోకసాని శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించడంతో వారి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలల్లో కళావేదికను నిర్మించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులను ఏకీకృతం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు సురేపల్లి వెంకట్, కోశాధికారి నల్ల మాద నారాయణరెడ్డి, జడ్పిహెచ్ఎస్ జిహెచ్ఎం చిన్న నాయక్, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ మనోహర్, మసన శివ తదితరులు ఉన్నారు.






## వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ

కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు

ఘనంగా ఎర్ర బిక్షపతి జన్మదిన వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బిక్షపతి జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు చేనమోని రాములు ముదిరాజ్ మాట్లాడుతూ ఎర్ర బిక్షపతి పేద ప్రజల కోసం సేవ చేయడం కోసం పుట్టిన వ్యక్తి అని నిరంతరం ప్రజాసేవలో నిమగ్నం అవుతూ పార్టీని తాండాల నుండి పల్లెల వరకు తీసుకువెళ్తున్నారని తెలిపారు. నిజాయితీకి నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరు ఎర్ర బిక్షపతి అని అన్నారు భవిష్యత్తులో ఎర్ర బిక్షపతి ఎన్నో పదవులు అధిరోహిస్తారని ప్రజాసేవలో తరిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్ర బిక్షపతి ని చాలువతో వృద్ధుల సమక్షంలో సన్మానించి కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ వస్కుల సుధాకర్,జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జెల్డా భాస్కర్, నేతల వెంకటేష్, నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు నాగిళ్ళ అంజి,సముద్రాల సహాదేవ్, సిహెచ్ బిక్కు,గంజి హరీకుమార్,విజయకుమార్, ఎర్ర గిరి,అవ్వారి శేఖర్,సత్యం,కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ని గద్దె దించాల్సిందేనని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ జాతీయ సమితి పిలుపులో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రచార యాత్ర లో భాగంగా నేరడిగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి పెద్దమునిగల్, కొత్తపల్లి పేర్వల ,నేరడిగొమ్ము తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన సిపిఐ ప్రజా చైతన్య యాత్రకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు... కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను పెంచి సామాన్యులు బతకలేని పరిస్థితిని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరల పెంపు అడ్డు అదుపు లేకుండా పెంచుతున్నారని ప్రజల పై ఏమాత్రం బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోడీకి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. విద్యావ్యవస్థను గాడిన పెట్టలేని కేంద్ర బిజెపి సర్కార్ యువత నుండి వస్తున్న వ్యతిరేకతను తగ్గించుకోవడంలో కంటి తుడుపు చర్యలు చేశారు. విద్యార్థులతో పెట్టుకుంటే ఎం జరుగుతుందో మోదీ కళ్లారా చూసారని అన్నారు.దేశంలోని విద్యారంగం నుండి మొదలుకొని అనేక రాజ్యాంగబద్ధ సంస్థలకు అధిపతులుగా ఆర్ఎస్ఎస్ సంబంధించిన వారిని నియమించిన తర్వాతనే వ్యవస్థలు పతనావస్థకు చేరుకున్నాయనేది వాస్తవం అన్నారు. 12 ఏళ్ల కాలంలో ఏనాడు బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన ఒక్క మాట కూడా మాట్లాడని ఆర్ఎస్ఎస్ ఇవాళ బయటకు వచ్చి పచ్చి మోసం, దగా చేయడానికి ప్రగల్బాలు పలుకుతున్నదని అన్నారు.ఈ విషయాన్ని ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన యువతరంపై ఇంకా వివిధ రాష్ట్రాలలో కేసులు పెడుతూ బెదిరిస్తూ ఇబ్బందులు గురిచేస్తున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని కనీస వేతనాలు అందుకోలేని కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతున్నదని, లక్షలాదిమంది ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్న తరుణంలో మరింత నిరుద్యోగాన్ని పెంచే విధంగా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు చేస్తున్నదని అన్నారు.కొత్త ప్రభుత్వ పరిశ్రమల ఊసులేదని,ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని అన్నారు.ప్రజలను పట్టించుకోని ప్రభుత్వ పథకాలు అందించాల్సింది పోయి కేవలం మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేవుళ్ళ పేరుతో బీజేపీ చేస్తున్న రాజకీయం ఎంతో కాలం చెల్లదని అన్నారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం,పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుకునే క్రమంలో సిపిఐ పార్టీ సెప్టెంబర్ 1న లక్షలాది మందితో రామ్ లీలా మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు కదలి రావాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అంజయ్య నాయక్,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా,, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనొద్దిన్, నేరడిగొమ్ము మండల కార్యదర్శి బొమ్ము రామాంజనేయులు , దేవరకొండ, చందంపేట, మండల పార్టీ కార్యదర్శులు ఉప్పునూతల వెంకటయ్య, సుదర్శన్ రెడ్డి నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు,రామ స్వామి, పల్లా రంగారెడ్డి, ఏం వెంగలయ్య.గిరిజన సమాక్యా జిల్లా అధ్యక్షులు దేవీలాల్ రమేష్ శివ బిక్ష మయ్య,సురేష్ ఆంజనేయులు వెంకటాచారి, నరేందర్, చందు, బక్కయ్య, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమం కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలి





వరుణ దేవుడిని ప్రార్థిస్తూ మహావరుణ యాగం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

రైతుల పంటలు పుష్కలంగా పండాలి

చెరువులు, ప్రాజెక్టులు నిండాలి

రాష్టం సుభిక్షంగా ఉండాలి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర రైతులు పండిస్తున్న పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మహావరుణ యాగంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై వరుణ దేవుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు నీటి పారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఆర్అండబి శాఖ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ సీఎల్పీ నేత, సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, మంత్రులను ఎమ్మెల్యే బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతుల సంక్షేమం, రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్నల కష్టమే మన కష్టం. రైతు పంట పండితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఈ వానాకాలంలో రైతులు ఎంతో ఆశతో పంటలు సాగు చేస్తున్నారు. వారికి అవసరమైన సమయంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలి. ప్రతి రైతు ఇంట సంతోషం వెల్లివిరియాలి అనేదే మా ఆకాంక్ష అని అన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షాలపై రైతుల్లో ఆందోళన నెలకొన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో మహావరుణ యాగం నిర్వహించడం ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలకు, సాగునీటి వనరులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిస్తే చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయి. భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతులకు సాగునీరు అందుతుంది. పంటలు పుష్కలంగా పండుతాయి. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.అని బాలు నాయక్ అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో వర్షపాతం విషయంలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగంపై సూచనలు అందిస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. రైతు పంటకు ప్రకృతి సహకరించాలని, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా నీరు అందాలని, రైతు కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఈ మహావరుణ యాగం సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే నాగార్జునసాగర్ ప్రాంతం నుంచి తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించే జల వనరులు సమృద్ధిగా నిండాలని, నల్లగొండ జిల్లా రైతులతో పాటు దేవరకొర నియోజకవర్గంలోని రైతులు కూడా పుష్కలమైన పంటలు పండించుకొని సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజాప్రతినిధులుగా తమ పూర్తి సహకారం ఉంటుందని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాడాలి

కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు10



:క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి రావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చాపల మారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల అమలుకు ఫైనల్ రూల్స్‌ను నోటిఫై చేయడంతోపాటు విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన చట్ట సవరణల ద్వారా పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్మికుల పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచుకునే వెసులుబాటు కల్పించడం దారుణమన్నారు. లేబర్ కోడ్‌లు అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతులకు పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.నిరసనల సందర్భంగా పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ముస్కు బుచ్చిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రావుల నరసింహ, నాయకులు కర్నాటి వెంకటేశం, అచ్చిని శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, టేకుమట్ల కృష్ణ, పర్సగోని యాదగిరి, పెదగాని నరసింహ, రేవెల్లి సత్తయ్య, చిక్కుల సైదులు, బొల్లెపల్లి చంద్రయ్య, కృష్ణయ్య, చెన్నయ్య, శంకరయ్య, వెంకటేశం, మహేష్, రాణి, వేదవతి, ఎరుపుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మాలగడ్డ ముత్యాలమ్మ దేవాలయంలో హుండీ పగలగొట్టి నగదు ఆభరణాలు చోరీ

**దేవరకొండ నీలగిరి వార్త**

మాలగడ్డ ముత్యాలమ్మ దేవస్థానంలోని హుండీ తాళం పగలగొట్టి నగదు దొంగతనం చేసిన ఘటన సోమవారం పట్టపగలే చోటుచేసుకుంది. చోరీ జరిగినట్టు గుర్తించిన కమిటీ సభ్యులుసీసీ కెమెరాలో రికార్డు కావడంతో, దృశ్యాల ఆధారంగా సంబంధిత వ్యక్తిని గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ విషయంపై దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకట్ రెడ్డి కి దేవస్థాన కమిటీ సభ్యులు ఫిర్యాదు అందించారు.
చోరీకి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు .



# అయ్యప్ప కాలనీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆషాడ మాసం పురస్కరించుకొని అయ్యప్ప కాలనీ మహిళలు సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీ పూజను నిర్వహించారు. గోరింటాకును మహిళలు ఒకే వద్ద చేర్చి రోకళ్ళతో దంచి ఒకరికి ఒకరు అందంగా గోరింటాకును పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం ద్వారా మహిళలలో శారీరకంగా ఉష్ణాన్ని తగ్గించి చల్లదనాన్ని ఇస్తుందని శాస్త్రీయంగా నిరూపణ అయిందని పేర్కొన్నారు. దేవతల కాలం నుండి ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆచారంగా వస్తుందని తెలిపారు. గోరింటాకు పెట్టుకున్న మహిళలు సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేస్తూ గోరింటాకు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బోనాల సందర్భంగా మూడు గుళ్ల అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పణ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్: బోనాల పండుగను పురస్కరించుకుని నేరేడ్మెట్‌లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ ప్రాంగణంలో శ్రీ నల్లపోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బోనాల పండుగ మరుసటి రోజు ఆనవాయితీగా మూడు గుళ్ల అమ్మవార్ల ఆలయానికి వెళ్లి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం, శ్రీ నల్లపోచమ్మ--ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మూడు గుళ్ల ఆలయ కమిటీ సభ్యులతో పాటు శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఏటా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈసారి కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# సమస్యల సత్వర పరిష్కారం కై అధికారులకి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల వినతి. సంబంధిత అధికారుల సానుకూల స్పందన..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

నల్లగండ్ల గ్రామంలోని అక్షయ ఫౌండేషన్ స్కూల్ సమీపంలో గత 20 ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్డు సమస్యలతో పాటు రోడ్డుపైనే ఉన్న విద్యుత్ స్తంభం సమస్యను నల్లగండ్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్నంరాజు , భిక్షపతి ఆధ్వర్యంలో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరిశంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన రాగం హరిశంకర్ యాదవ్ సమస్యలు ఉన్న ప్రాంతాన్ని సందర్శించి, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలపై సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి ప్రజలు ఇబ్బందులు పడకుండా వీలైనంత త్వరగా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇప్పించారు.



# మియాపూర్ డివిజన్‌లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని మియాపూర్ కాంగ్రెస్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ వో లు) చేపడుతున్న ఓటర్ల నమోదు, వివరాల ధృవీకరణ, సవరణ తదితర ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, బి ఎల్ ఏ లు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా పాల్గొని, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలి. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదు అలాగే సర్ నమోదు ధృవీకరణకు ఆగస్టు 10, 2026 నేటే చివరి తేదీ అని గుర్తుచేస్తూ, ప్రతి అర్హ ఓటరు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈరోజులోపు ఎన్యుమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా సమర్పించి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, సాయి నిఖిల్, రామ్, భువనేశ్వర్, బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.




# మియాపూర్ డివిజన్‌లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని మియాపూర్ కాంగ్రెస్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ వో లు) చేపడుతున్న ఓటర్ల నమోదు, వివరాల ధృవీకరణ, సవరణ తదితర ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, బి ఎల్ ఏ లు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా పాల్గొని, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలి. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదు అలాగే సర్ నమోదు ధృవీకరణకు ఆగస్టు 10, 2026 నేటే చివరి తేదీ అని గుర్తుచేస్తూ, ప్రతి అర్హ ఓటరు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈరోజులోపు ఎన్యుమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా సమర్పించి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, సాయి నిఖిల్, రామ్, భువనేశ్వర్, బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.




# పడాల తిరుపతికి ఘన సన్మానం

**కరీంనగర్ ఆగస్టు 10నీలగిరి వార్త.**

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎస్ఆర్ఆర్)లో టీజీసీజీటీఏ ఆధ్వర్యంలో పీజీ ఎంట్రెన్స్ వృక్షశాస్త్ర ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ కన్వీనర్ డాక్టర్ పడాల తిరుపతిని ఘనంగా సన్మానించారు. 65 రోజుల పాటు నిర్వహించిన ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్రస్థాయిలో టాప్-10లో 1, 2, 3, 5, 10వ ర్యాంకులతో పాటు మరో 32 మంది అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ టీజీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి సూచనలు, అధ్యాపకుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ, గురుకుల, అటానమస్ కళాశాలలు, ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఈ ఉచిత కోచింగ్ ఎంతో ఉపయోగపడిందన్నారు. కార్యక్రమంలో టీజీసీజీటీఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మామిడిపల్లి సత్యప్రకాశ్, కార్యదర్శి డాక్టర్ గోపు శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ తిరుక్కోవేల శ్రీనివాస్, డాక్టర్ తాండ్ర కరుణాకర్, డాక్టర్ ఎడేళ్ల నారాయణ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం.

- తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వడ్డే శ్రీనివాస్ .

**తాండూరు, ఆగస్టు 10 :**

నూతనంగా నియమితులైన తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ ని, వైస్ చైర్మన్ షేక్ కాశీం ని, నూతన డైరెక్టర్లను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ గారు, వైస్ చైర్మన్ గారు, డైరెక్టర్లు ఎమ్మెల్యే బీఎంఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్

**తాండూరు, ఆగస్టు 10 :**

భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన యు. రమేశ్ కుమార్ హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రాంచేందర్రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర నాయకత్వం అభినందనలు తెలియజేసింది.ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ ముఖ్య నేతలు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ?సమావేశశీ లో ముఖ్యనాయకులు ఉద్దేశించి మాట్లాడతూ ?పార్టీ బలోపేతమే ధ్యేయం అని జిల్లాలో బీజేపీని ౦రింత క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.?సమిష్టి కృషితో విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాలైన పరిగి, వికారాబాద్, తాండూర్ లలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, అందరి భాగస్వామ్యంతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నాయకులు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు ?కర్ణం ప్రహ్లాద రావు, మాధవరెడ్డి, శివరాజ్, గిరామోని శ్రీనివాస్, శంకర్ నాయక్, సాహు, శ్రీలత, శ్రీధర్ రెడ్డి, వీబీ రెడ్డి, మారుతీ కిరణ్, మిట్ట పరమేశ్వర్, వడ్ల నందు, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, బాలేషం, విజయ్ కృష్ణ ముదిరాజ్, భద్రశ్వర్, కేశవ్లు, యాదవ్, నాగారం మల్లేశం, శిరీష, రాజేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ గుంజా రేణుక నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన జెరిపేట్ ఈశ్వర్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ప్రముఖ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కేశవ నగర్ కాలనీ నివాసితులు జెరిపాటి ఈశ్వర్ సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ గుంజా రేణుక నారాయణ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి భగవద్గీత పుస్తకాన్ని అందజేయడం జరిగినది.తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వడ్డెర కుల బంధువులందరికీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందరికీ అందేటట్లు కృషి చేయాలని కోరారు.వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ గుంజ రేణుక నారాయణ ని కలిసిన వారిలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజక వర్గం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి, ముద్దంగుల యాదగిరి, బ్రహ్మానందం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండగ వేడుకలు

**గ్రామంలో ప్రజలందరూ అమ్మవారు ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలి**

**గ్రామ సర్పంచ్ జగన్ రెడ్డి**

**భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఎంతో ఘనంగా బోనాల వేడుకలు**

**నవాబుపేట్ మండల మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివప్రసాద్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్: ఎత్రాజ్పల్లి గ్రామాల్లో బోనాల పండగ సందడి నెలకొంది. గ్రామ దేవతలను కొలుస్తూ ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బోనాల పండగను పురస్కరించుకుని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ నేపథ్యంలో నవాబుపేట్ మండలంలోని ఎత్రాజ్పల్లి గ్రామంలో బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు నెత్తిన బోనాలను పెట్టుకుని డప్పుచప్పుళ్లు, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నవపేట్ మండల సీనియర్ నాయకులు మేనేపల్లి శివప్రసాద్. పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ బోనాల పండగ శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని



ఆకాంక్షించారు. బోనాల సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటూ గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో పండగను నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, ఆనందం కలగాలని భక్తులు ప్రార్థించారు.

# ఎల్లకొండ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జాతర వేడుకలు

**గ్రామ దేవతలు , అమ్మవార్లకు బోనాలతో నైవేద్యాలతో పూజలు అందుకున్న గ్రామ ప్రజలు మహిళలు**

**గ్రామంలో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు ఉండాలి**

**నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచుల అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండల్ యాదవ్**

నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎ ల్ల కొండ గ్రామంలో ఆదివారం ఎంతో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వాతావరణం నెలకొంది గ్రామంలో గ్రామ దేవతలకు గ్రామంలో బోనాలతో పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు మహిళలు సంప్రదాయ వస్త్రాదారులలో బోనాలను తలపై మోసుకుంటూ డప్పు చప్పుల్లో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పోచమ్మ తల్లిని దర్శించుకుని గ్రామానికి సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ గ్రామ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాలకు ప్రతి కానీ పేర్కొన్నారు గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆనందంగా ఉందని తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంప్రదాయ పరిరక్షిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో , గ్రామపంచాయతీ కార్యదర్శి. వెంకటయ్య ఉప సర్పంచ్ వెంటని రాంచందర్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు

# భక్తిశ్రద్ధలతో శ్రీ కాళికా దేవి బోనాల జాతర









**- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు, ఆగస్టు 10 :**

భక్తిశ్రద్ధలతో శ్రీ కాళికా దేవి బోనాల జాతర కొనసాగింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. సోమవారం తాండూర్ పట్టణంలో శ్రీ కాళికా దేవి బోనాల జాతర నిర్వహించారు. ఆషాఢ మాస బోనాల సందర్భంగా తాండూరులో అమ్మవారి భక్తాభృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కాలికాదేవి అమ్మవారి పల్లకి సేవ, ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అమవారి ఆశీర్వాదంతో తాండూరు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజా బాల్ రెడ్డి, ఈ ఓ నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చించల్పేట్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ..!!

**గ్రామంలోని ప్రజలంతా గ్రామదేవతల ఆశీస్సులతో సుఖ సంతోషంగా ఉండాలి**

**గ్రామ సర్పంచ్ అనసూయ అనంతరాములు**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండలంలోని చించల్పేట్ గ్రామంలో బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్. గుడిసె అనసూయ అనంత రాములు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఎలాంటి ఆపదలు రాకుండా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోసం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గ్రామ ప్రజలు సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# వికారాబాద్ జిల్లా బీఎస్పీ సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహణ

**వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**గ్రామ గ్రామాన బూత్, సెక్టార్ కమిటీలు ఏర్పాటుకు పిలుపు**

**వికారాబాద్: వికారాబాద్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం ఈరోజు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది.**



ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా

- 4వ జోన్ చీఫ్ సెక్ ఇంచార్జ్ శ్రీరామ్ కృష్ణ - 4వ జోన్ ఇంచార్జ్ అంతటి నాగన్న - చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్
- వికారాబాద్ జిల్లా అధ్యక్షులు చెట్టుకింది ఇసువప్ప హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ గ్రామాన బూత్ కమిటీలు మరియు సెక్టార్ కమిటీలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని కొడంగల్, పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో నింపాలని, జిల్లా కమిటీని కూడా పూర్తి చేయాలని సూచించారు. పార్టీ విధి విధానాలను ఏనుగు గుర్తును ప్రతి ఓటర్ కు తెలియజేసేలా కార్యకర్తలు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

కొడంగల్ అసెంబ్లీ ఇంచార్జ్ యు. రమేష్ బాబు , కొడంగల్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీనివాస్ , వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ జనార్ధన్ , వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్ , పరిగి అసెంబ్లీ అధ్యక్షులు చెన్నప్ప , ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశం , అసెంబ్లీ కార్యదర్శి అరుణ్ కుమార్, కొడంగల్ డి.ఎస్.పి నాయకులు ఎర్ర కృష్ణ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు



# రిపు 'రణము నాపవయ్య రామచంద్ర(శతకం) పుస్తకావిష్కరణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్ట్10:**

ప్రముఖ కవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామారావు కలం నుండి జాలు వారిన ' రణము నాపవయ్య రామచంద్ర(శతకం)' పుస్తకావిష్కరణ ఈ నెల 12న బుధవారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో ఉన్న రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ లో జరుగనుంది. రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం, జనవిజ్ఞాన వేదిక, జాషువా సాహిత్య వేదిక, అక్షరాల తోవ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రిటైర్డ్ ఎంఇఓ ఎస్వీఆర్ పురుషోత్తమరావు అధ్యక్షత న జరిగే ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథితులుగా యాదాద్రి టెంపుల్ కార్యనిర్వహణాధికారి జే.భవాని శంకర్ హాజరు కానున్నారని, ప్రముఖ కవి, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించనున్నారని నిర్వాహకులు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షుడు హరి శ్రీనివాస్, ప్రముఖ కవులు జీవన్, హెచ్వీఎల్ ప్రసాద్ బాబు, వురిమళ్ల సునంద తదితరులు హాజరయ్యే ఈ సభకు సాహిత్యవేత్తలు, సాహిత్యాభిలాషులు, కవులు, రచయితలు, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని రచయిత పొత్తూరి సీతారామారావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు

# ఎమ్మిగనూరు--సోగనూరు రోడ్డుపై అక్రమ ఇసుక దందా?





**స్కూల్ పక్కనే ట్రాక్టర్లతో ఇసుక తరలింపు.. ఒక్క ట్రాక్టర్‌కు రూ.3,500 నుంచి రూ.4,000 వరకు వసూళ్ల**

### ఆరోపణలు

ఎమ్మిగనూరు: ఆగస్టు10 నీలగిరి వార్త

ఎమ్మిగనూరు--సోగనూరు రహదారిపై ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల సమీపంలోనే ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తూ, ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 3,500 నుంచి రూ. 4,000 వరకు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాల పక్కనే ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక దందాకు అడ్డుకట్ట ఎప్పుడు? ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల సమీపంలో ఇలాంటి రవాణా వల్ల విద్యార్థులకు, స్థానికులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అక్రమం నిజమని తేలితే ట్రాక్టర్లను సీజ్ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మౌనం వీడి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడతారా? లేక ఇసుక దందాకు అడ్డుకట్ట లేకుండానే కొనసాగిస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది.

## శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు 14 వ చాతుర్మాస్య దీక్ష స్వీకరణ.

మంత్రాలయం, ఆగస్టు 10 నీలగిరి వార్త



మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు సోమవారం రోజున చాతుర్మాస్య దీక్షను స్వీకరించారు. ఉదయం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు నిర్వహించి పట్టుబట్టలు అలంకరించారు. అనంతరం పూజా మందిరంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ చాతుర్మాస్య దీక్షను శ్రీ మఠం పీఠాధిపతులు 48 రోజుల పాటు కొనసాగిస్తారు. ఈ దీక్షలో ఉన్నంతకాలం గ్రామ పొలిమేరలు దాటకుండా శ్రీ మఠం లోనే ఉంటారనీ శ్రీ మఠం అధికారులు తెలిపారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు విచ్చేసిన భక్తాదులను ఆశీర్వదించారు.



## కేంద్రం ప్రజా వ్యతిరక విధానాలకు కాంగ్రెస్ పార్టీ ధర్నా

నీలగిరి వార్త

వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి లో కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసోద్దీన్ అద్వర్యం లో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ముఖ్యం గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ -20 పెట్రోల్లో ఇథనాల్ కలిపే బిల్ వెంటనే రద్దు చేయాలనీ, దీని వలన మధ్యతరగతి ప్రజలు చాల నష్టపోతున్నారని అన్నారు. దీనివల్ల పెట్రోల్ వాహనాలు మైలేజ్ తక్కువ రావడమే కాకుండా, ఇంజన్ పాడయ్యే అవకాశం ఎక్కువుందని అన్నారు. దీని వలన దిగువ మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్ట పోతారని వాపోయారు. వాహనాల్లో పొసే పెట్రోల్ పరిమాణం తగ్గినప్పుడు ధర ఎందుకు తగ్గట్లేదని ఆందోళన వ్యక్తం చేసారు. అదే విదంగా పేద ప్రజలకి సేవ చేసే స్వచ్ఛంద సంస్థలకి అవనిపాశంగా ఎఫ్. సి. ఆర్. ఏ -2026 విదేశీ విరాళాల నియంత్రణ చట్టం -2026 బిల్ ఉందని, ముఖ్యన్గా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజా వ్యతిరేక విధానాన్ని ప్రశ్నించే స్వచ్ఛంద సంస్థలని టార్గెట్ చేసుకున్నట్లు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా స్పోక్ పర్సన్, జనరల్ సెక్రటరీ, జిల్లా కార్యవర్గం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ కార్యవర్గం, వివిధ హోదాల్లో ఉన్న నాయకులూ పాల్గొన్నారు.



## జయంతి ఉత్సవాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం.

నీలగిరి వార్త

కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కమాన్ పూర్" మండల కేంద్రంలో "స్వయం భూ "గా వెలిసిన "ఆదివరాహస్వామి" క్షేత్రంలో శ్రావణ మాసంలో ఈ నెల 23 నుండి 26 వరకు జరగనున్న "జయంతోత్సవాలకు " హాజరు కావాలని కోరుతూ.. రాష్ట్ర ఐ. టీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు కమాన్ పూర్ ఆదివరాహస్వామి దేవస్థానం తరుపున గౌరప్రదంగా ఆహ్వానిస్తూ.. ఆహ్వాన పత్రాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలోని వారి స్వగ్రామంలో గల స్వగృహంలో అందజేశారు. ఈ ఆహ్వాన పత్రికను అందుంచిన వారిలో ఆదివరాహస్వామి దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొసన కాంతారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు తో పాటు డైరెక్టర్లు తీగల రాజయ్య తోపాటు ఇనగంటి చిన్నారావు, బోనాల సత్యం, దాసు ఉన్నారు.



## మంత్రాలయం లో వైసీపీ ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ పై వైసీపీ నేతలు నిరసన..

నీలగిరి వార్త

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే వై.బాల నాగి రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు బారి ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమీ ప్రభుత్వం డీఎస్సీ ఉద్యోగాలు ప్రతి ఏటా 2.50 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2.5 సంవత్సరాలు కావస్తున్న కేవలం 20 వేలు డీఎస్సీ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారనీ ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి మండి పడ్డారు. ఇప్పటికైనా డీఎస్సీలో జరిగిన అవకతవకాలపై సిబిఐ విచారణ జరిపించాలని, లేకపోతే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.1.10 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్ చుట్టు ఫెన్సింగ్

నీలగిరి వార్త.

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి మేడిపల్లి-రామగిరిఖిల్లా శివారులో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణంకు భూసేకరణ పూర్తి అయింది. రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతుల నుండి పట్టా, ప్రభుత్వ భూములు సుమారు 280 ఎకరాలు సేకరించడం జరిగింది. ఈ భూములలో పలు ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ఐటి, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ నెల 03వ తేదీన ఈ ప్రాంతంలో పర్యటించారు. ఈ భూమి చుట్టు ఫెన్సింగ్ నిర్మాణం పనులకు టెండర్లు పూర్తి కాగా పనులు ప్రారంభం అయ్యాయి. రూ. 1.10 కోట్లు నిధులు కేటాయించగా హైదరాబాద్ కి చెందిన సివిజన్ కంపెనీ టెండర్లు దక్కించుకుంది. శ్రీరామ్ సాగర్ కాలువ నుంచి పల్లె ప్రకృతి వనం వరకు సుమారు 500 మీటర్లు ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మిస్తారు. ఆరు కిలోమీటర్ల చుట్టూ తో 5 వైర్లతో ఫెన్సింగ్ వేస్తారు. నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించటం పట్ల సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు హర్షం వెళ్లబుచ్చారు.



## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల రాస్తారోకో

### తాండూర్‌లో జైల్ భరో కార్యక్రమం..

### జాతీయ రహదారిపై నిరసన

నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్ భరో నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం తాండూర్ మండలంలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, వ్యవసాయ కార్మిక సంఘం తాండూర్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికులు స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం అనంతరం అనేక పోరాటాలు చేసి, ప్రాణత్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మికులకు ఇబ్బందులు కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కరువు సమయంలో వలసలను నివారిస్తూ వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త వీబీజీ రాంజీ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి కూలీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీ, గిరిజనులతో పాటు ఇతర పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేసి, పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు లీలారాణి, సత్యవతి, కే. విజయలక్ష్మి, ఎం. విజయలక్ష్మి, శారద, లక్ష్మి, మగ్దూం, జైనేని రాజయ్య, బొల్లం రాజేశం, రెడ్డి మల్లక్క, వరలక్ష్మి, జైనేని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రావుపేటలో పశువుల చోరీ కలకలం

### ఒకేసారి నాలుగు ఆవులు మాయం.. గుర్తుతెలియని వ్యక్తుల పనేనా?

### పోలీసులకు ఫిర్యాదు.. ఆచూకీ కోసం యజమాని విజ్ఞప్తి

నీలగిరి వార్త

గోపాల్‌రావుపేట గ్రామంలో పశువుల చోరీ కలకలం రేపింది. ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన తుపాకుల ఆరుపతి (తండ్రి గంగయ్య)కు చెందిన నాలుగు ఆవులను గుర్తుతెలిర్యాప్తు చేపట్టి ఆవుల ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఆవుల ఆచూకీ తెలిసిన వారు లేదా చోరీకి సంబంధించిన సమాచారం ఉన్నవారు 8179583316 నంబర్‌కు సమాచారం అందించాలని బాధితుడు కోరారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష

నీలగిరి వార్త

మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో లో మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు అధ్యక్షతన రేకుర్తి హాస్పిటల్ సౌజన్యంతో లైన్స్ క్లబ్ సభ్యులు జోగా నరేష్ తండ్రి కీర్తిశేషులు జోగ జనార్ధన్ స్మారకర్ధం గా ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు ప్రజలకు ఇంత ఉపయోగపడుతున్నాయని, ఇవే కాకుండా గుండె వైద్య శిబిరాలు, క్యాన్సర్ శిబిరాలు పేదలకు సహాయం చేస్తుందని తెలిపారు. ఈరోజు 150 మంది హాజరు కాగా 40 మందిని కంటి ఆపరేషన్లకు రేకుర్తి హాస్పిటల్ కు పంపామని అన్నారు. ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ, పేదల ప్రజల సేవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని, వారి సేవలు పట్టణ గ్రామీణ ప్రజలు మరువరని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, మెట్ పల్లి లయన్స్ క్లబ్ రాష్ట్రంలోనే సేవా కార్యక్రమాలలో మొదటి స్థానంలో ఉందని, జిల్లాలో కూడా టాప్ ర్యాంకు సాధించిందని అన్నారు. మెట్ పల్లి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇటీవల కంటి శిబిరాలు, క్యాన్సర్ శిబిరాలు, గుండె వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాయని గుర్తుచేశారు. వీరి సేవలను పట్టణ, గ్రామీణ ప్రజలు మరవరని కొనియాడారు. సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని, వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్ములశ్రీనివాసరావు, సెక్రెటరీ బొమ్మల శివ, ట్రెజర్ జోగా జగదీశ్వర్, కౌన్సిలర్లు నునుగొండ నరేష్, గుడికందుల అజయ్, కాజా అజీముద్దీన్, దొంతుల ఆంజనేయులు, బొమ్మల శంకర్, కోట విజయ్ కుమార్, జోగ నరేష్, ఆల్ రౌండర్ గంగాధర్, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విమలక్క 50 ఏళ్ల ప్రజా సాంస్కృతిక ఉద్యమం

**50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం**

**సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం**

**విలేకరుల సమావేశంలో విమలక్క**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు10:

అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సాంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం12గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు. తన జీవితకాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట,పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు , ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూఢత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియాలో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని




అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకారులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్ష సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టిపి జెఎసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులు పాల్గొన్నారు.

# 55 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ వంద శాతం పూర్తి

ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 10:

ముదిగొండ మండలంలోని 55 పోలింగ్ కేంద్రాల్లో ఎన్యూమరేషన్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసిన సందర్భంగా సువర్ణపురం గ్రామంలో బూత్ స్థాయి ప్రతినిధులు, పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. మండల ఎన్నికల నమోదు అధికారి భూక్య ధర్మానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన బూత్ స్థాయి ప్రతినిధులను అభినందించారు.ముసాయిదా ఓటరు జాబితా విడుదల అనంతరం కొత్త ఓటర్ల నమోదు, పేర్లలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై మరింత అప్రమత్తంగా పనిచేయాలని సమావేశంలో సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు లేకుండా జాబితాను పక్కాగా రూపొందించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.మధిర నియోజకవర్గ ఓటర్ల నమోదు బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లెల అజయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చిరామయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పసుపులేటి దేవేంద్రం తదితరులు పాల్గొని బూత్ స్థాయి ప్రతినిధుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగాని నాగరాజు, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు తిరుపతిరావు, కోడె నాగేశ్వరరావు, మండల పర్యవేక్షకులు లక్ష్మణ్‌గౌడ్, పొదిల గోపి, బాలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా నాగరమ్య

**క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదిగిన యువతి**

**పిల్లలు అభివృద్ధిలోకి వచ్చినప్పుడే నిజమైన ఆనందం**

ఖమ్మం, నీలగిరి వార్త ఆగస్టు 10:

స్థానిక మామిళ్లగూడెంలో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్ శ్రీలక్ష్మిల కుమార్తె అఖిల నాగరమ్య చిన్ననాటి నుండే చదువులో ముందుండి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తినప్పటికి, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు. తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నగరంలోని మామిళ్లగూడెం మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్‌లో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో తన చదువును కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేసిన అఖిల నాగ రమ్య తాజాగా ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, ఆమెను చదివించిన ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది. "విద్యకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవు" అన్నట్లుగా అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, చదివిన పాఠశాల-- కళాశాలలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షిస్తున్నారు. తల్లిదండ్రుల ఆనందంకూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్ శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల




నాగరమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానమును ఈ రోజు సాయంకాలం తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి వెంట వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎం.ఎల్.సి బస్వరాజు సారయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా॥ సత్యశారదా దేవి, చాహత్ బాజ్పాయ్ తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి ఆలయ ఈ.ఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్ధకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మోడీ తీరు మారకుంటే పతనమే

**కార్పొరేట్, సంపన్నుల సేవలో కేంద్ర సర్కార్**

**అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు**

**-ఖమ్మంలో విజయవంతమైన జైల్ భరో**

**వందలాది మంది అరెస్టు**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు10:

ప్రధానమంత్రి మోడీ తీరు మారకుంటే పతనం తప్పదని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. కార్మిక హక్కులను హరించి వేస్తూ లేబర్ కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చారని వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టి రైతును భూమి నుంచి తరిమేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదని నేతలు -తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు ఖమ్మంలో సోమవారం జైల్భరో కార్యక్రమాన్ని -నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వందలాది -మంది రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అఖిలపక్ష నేతలను -అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వందల సంఖ్యలో ఆందోళనకారులు తమను కూడా అరెస్టు చేయాలంటూ పోలీస్ స్టేషన్లో చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఆందోళనకు సిపిఐ




జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, బానోత్ చంద్రావతి, సివై పుల్లయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, వి. కోటేశ్వరరావు, -వై. ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, కార్మిక సంఘాల నాయకులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, జి. రామయ్య, యర్రా శ్రీనివాస్, మెరుగు -సత్యనారాయణ, అశోక్, నరాల నరేష్ నాయుడు, ఎండివై పాషా తదితరులు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ సంపన్నుల సేవలోనే ఉందని రైతులు, కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. దేశ సంపదను అంబానీ, -అదానీలతో పాటు కార్పొరేట్లకు కట్టబెడుతూ వ్యవసాయ రంగాన్ని కూడా వారి పరం చేసేందుకే నూతన సాగు చట్టాలను తీసుకు -వచ్చిందని ఆయన తెలిపారు. చారిత్రిక పోరాట నేపథ్యంలో సాగు చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన దొడ్డి దారిని వాటిని అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు. పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు వాటి అమలుకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకు రావాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకు వచ్చేంత -వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనను నిర్వహించి ఈ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామన్నారు. వ్యవసాయాన్ని -లాభసాటిగా చేయడమంటే కార్పొరేట్లకు కట్టబెట్టడమేనా అని ఆయన ప్రశ్నించారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదన్నారు. యాజమాన్యాల చేతుల్లో కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ కార్మిక లోకం నిరసిస్తుందన్నారు. 12 ఏళ్ల కాలంలో మోడీ ఏ ప్రజా అనుకూల నిర్ణయాన్ని చేయలేదని ప్రజలను వంచించే ప్రయత్నంలోనే దశాబ్ద కాలం గడిపారని హేమంతరావు తెలిపారు. ధరల పెరుగుదలను నియంత్రించడంలో సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆయన తెలిపారు. సంఘటిత పోరాటాలే మోడీ ప్రభుత్వాన్ని నిలువరిస్తాయన్నారు. రాముడి పేరుతో ఎంతో కాలం ప్రజలను వంచించలేరని హేమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడికంటి వెంకటరెడ్డి, శంకరయ్య, సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, బండి పద్మ, వై. విక్రం, నవీన్రెడ్డి, శోభ, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త ప్రతినిది:

తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మైలారపు లింబాద్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనతో గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణపై.

### లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (ప్రీవీ జీజ్) కింద ఆర్థిక సేవల పరిస్థితి, జనధన్ ఖాతాల సంఖ్య, రూపే కార్డుల జారీ, ఆధార్ అనుసంధానం, ఖాతాల నిర్వహణ, డీబీటీ ప్రయోజనాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లలో డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ మౌలిక వసతుల విస్తరణపై కూడా వివరాలు కోరారు.వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వరంగల్ జిల్లాలో పీఎంజేడీవై ఖాతాలు 2024 మార్చిలో 2,69,894 ఉండగా.. 2026 మార్చి నాటికి 3,02,317కు పెరిగాయి. ఇదే సమయంలో ఆధార్‌తో అనుసంధానమైన ఖాతాలు 2,18,133 నుంచి 2,65,470కు చేరాయి. రూపే కార్డులు 2,12,030 నుంచి 2,26,409కు పెరిగాయి.జన్‌ధన్ ఖాతాల సంఖ్య పెరిగినప్పటికీ ఆపరేటివ్ ఖాతాల సంఖ్యలో తగ్గుదల నమోదైంది. 2024 మార్చిలో 2,28,257 ఖాతాలు ఆపరేటివ్‌గా ఉండగా.. 2026 మార్చి నాటికి ఆ సంఖ్య 2,20,607కు తగ్గింది. పీఎంజేడీవై ఖాతాలకు అనుసంధానమైన డీబీటీ పథకాల వివరాలను కేంద్ర స్థాయిలో ప్రత్యేకంగా నిర్వహించడం లేదని కేంద్ర మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ జిల్లాలో జనధన్ ఖాతాల సంఖ్య పెరగడం స్వాగతించదగ్గ పరిణామమే అయినప్పటికీ, ఖాతాలు తెరవడమే కాకుండా అవి నిరంతరం వినియోగంలో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పేద, అణగారిన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా చేరేందుకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరం చేయాలన్నారు. డిజిటల్ చెల్లింపులపై అవగాహనను మరింత విస్తరించి, మహిళలు, రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు సహా ప్రతి వర్గానికి ఆర్థిక అక్షరాస్యత కల్పించాలని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో బ్యాంకింగ్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి, ప్రతి అర్హుడికి బ్యాంకింగ్ సేవలు, డీబీటీ ప్రయోజనాలు అందేలా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలి అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.



## పరకాలలో ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  సభ విజయవంతం చేయాలి.

### పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ మరియు పరకాల,నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి  సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నిర్వహించారు.ఈ నెల 16వ తేదీన పరకాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  పాల్గొనే బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. బూత్ లెవెల్ నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి, ప్రజలను పెద్ద ఎత్తున సభకు తరలించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.కమిట్‌మెంట్‌తో కూడిన బలమైన ఆర్గనైజేషన్‌తో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే సభ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుందని అన్నారు.సభ ఏర్పాట్లు, ప్రజల రవాణా, ప్రచార కార్యక్రమాలు, బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.





## వరంగల్ ఐటీఐకి 'హబ్'గా అప్ గ్రేడ్ చేయాలి.

### పీఎం-సేతు కింద హాస్టల్ మంజూరు చేయండి.

### కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వినతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ను పీఎం-సేతు పథకం కింద 'స్పోక్' నుంచి 'హబ్'గా అప్‌గ్రేడ్ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసి వివరించారు. 1959లో ఏర్పాటైన వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రస్తుతం సుమారు 1,402 మంది శిక్షణ పొందుతున్నారని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు అధికంగా ఉన్నందున సంస్థను ఆధునిక సౌకర్యాలతో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఎస్‌సీసీఎల్ భూపాలపల్లి, ఎన్టీపీసీ రామగుండం, కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్, కాజీపేట--వరంగల్ రైల్వేతో పాటు ఇతర పారిశ్రామిక రంగాల విస్తరణతో భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు భారీగా డిమాండ్ ఏర్పడనుందని కడియం కావ్య వివరించారు. ఐటీఐని హబ్‌గా అభివృద్ధి చేస్తే ఆధునిక సాంకేతిక పరికరాలు, పరిశ్రమలకు అవసరమైన కోర్సులు, అప్రెంటిస్‌షిప్, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు.వరంగల్ ప్రభుత్వ ఐటీఐని హబ్‌గా, హనుమకొండ, కాజీపేట, భూపాలపల్లి, మహబూబాబాద్‌లోని సంబంధిత సంస్థలను స్పోక్‌లుగా అభివృద్ధి చేయాలని ఎంపీ ప్రతిపాదించారు. దీనివల్ల ఉమ్మడి ప్రాంతంలో నైపుణ్య శిక్షణను సమన్వయంతో విస్తరించి, అధిక సంఖ్యలో యువతకు ఆధునిక శిక్షణ అందించవచ్చని



పేర్కొన్నారు.వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రస్తుతం ప్రత్యేక హాస్టల్ సదుపాయం లేదని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు నిత్యం సుదూర ప్రయాణాలు చేయాల్సి వస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పీఎం-సేతు కింద ఆధునిక శిక్షణ సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల వసతి, భోజనం, పారిశుద్ధ్యం, చదువు తదితర సౌకర్యాలతో కూడిన హాస్టల్ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు.వరంగల్ ఐటీఐని హబ్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు హాస్టల్ భవనానికి ప్రాధాన్యం ఇచ్చి మంజూరు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

## క్రమశిక్షణ ఆశయం తో విద్యార్థులు ఉన్నత స్థితికి వెళ్ళాలి.

### బాలాజీ విద్యా సంస్థల యజమాన్య చైర్మన్ డాక్టర్ అండ్రు.వనజ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి పిలుపు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక లక్నెపల్లి నర్సంపేట మండలం లోని బాలాజీ గ్రూప్ అఫ్ కాలేజెస్ లో వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి యువ వికాస్ 8,9,10, ఇంటర్ విద్యార్థిని విద్యార్థులు 1200 మంది పైగా శ్రీరామ హృదయ సత్సంగ్ కళాశాల లోని ఆవరణలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో శ్రీ విష్ణు పారాయణములు చేసినారు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామివారి మంగళ శాసనములతో శ్రీ రామచంద్ర స్వామి హృదయ కళశము వికాస తరంగిణి మహిళలు, సభ్యులు కో ఆర్డినేటర్ విద్యార్థుల మధ్య కళాశాల ప్రాంతంలో శోభా యాత్ర శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సదస్సులో వక్తలు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి క్రమశిక్షణ తో కూడిన విద్యతో ఒక అంబిషన్ తో ఉన్నత స్థితి పొందాలని, శ్రీరామ హృదయ కళశము దాస్యం. రంగనాథ స్వామి, న్యాయాధికారి ముఖ్య అతిథిగా మాట్లాడుతు వికాస తరంగిణి అంటే యువ వికాస్ ప్రజ్ఞ, సంస్కార ఆరోగ్య వికాస్ అని మానవ సంబంధాలు సమాజం లో ప్రేమానురాగలు లోపించాయని విద్యార్థులు తల్లి తండ్రి గురువు దైవం అంటే దైవ ఆధ్యాత్మిక బావాలు నడవడిక మంచిగా ఉండాలని మొబైల్ వాడకం తగ్గించాలని చెప్పారు, మాంటిస్సోరి స్కూల్ అధినేత ఎర్ర జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలో తల్లి తండ్రులు మీకోసం ఎన్నో కష్టాలు చేసి చదివిస్తున్నారు గురువులపట్ల గౌరవంగా ఉండి చదువుల్లో రాణించాలని చెప్పారు, ప్రజ్ఞ ఇంచార్జి ముదుంబై. రామానూజ చార్య మాట్లాడుతు శ్రీరాముడు పురోషోతముడు, సుగునాభిరాముడు, అన్నదమ్ముల పట్ల, భార్య కుటుంబం పట్ల గౌరవం తల్లి తండ్రి మాట విన్న



శ్రీరాముడు రాజ్య పాలన చాలా మంచిగా ఉండేదని విద్యార్థులు అమూల్య మైన సమయం చదువుకు కేటాయించాలని శ్రీరాముడి కలశం లో బియ్యం వేస్తే ఆ దైవ ఆశీస్సులు ఉంటాయని చెప్పారు రాజు.మల్యల మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన యుక్త వయస్సులోనే అలవార్చుకోవాలని విద్యార్థులకి సభా ప్రాంగనం అంత మాటలతో జోష్ నింపారు, సట్ల వీరయ్య మాట్లాడుతు మారుతున్న కాలానికి అనుగునంగా విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవాలని దైవము పట్ల విశ్వాసంతో ఉండాలని, సరిత ఉమేన్ విటి సభ్యులు విద్యార్థులు ఈ దశలో చదువు పై శ్రద్ద పెట్టాలని, చివరగా డాక్టర్ వనజ మాట్లాడుతూ శ్రీరామ హృదయ కళశ బియ్యం వేసిన విద్యార్థులందరికి శ్రీ రాముడి కృపా కటాక్షం ఉండాలని పాల్గొన్న అందరికి కృతజ్ఞతలు తెలిపారు. చివరగా విద్యార్థులు కళశములో బియ్యం వేసి శ్రీరామ అంటూ అందరూ పాల్గొన్నారు, అన్నప్రాసధ వితరనతో కార్యక్రమం సుసంపన్నం ఐనది.

## వరంగల్ నగరానికి కొత్త సొబగు.





### కాకతీయ వైభవానికి సరికొత్త వెలుగు.

### రూ.6.20 కోట్లతో పునరుద్ధరించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ప్రారంభం.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా రూ. 6.20 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మ్యూజికల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటెన్, ప్రత్యేక లేజర్ షోను మంత్రి వీక్షించారు. కాకతీయుల చరిత్ర, పరిపాలనా వైభవం, కళలు, సంస్కృతి, శిల్పకళను వెలుగు, సంగీతం, దృశ్యాల సమ్మేళనంతో కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించిన తీరు ఆకట్టుకుంది. చరిత్ర పుస్తకాల్లో చదివే కాకతీయుల ఘనతను సజీవ దృశ్యాల రూపంలో సందర్శకులకు పరిచయం చేసేలా లేజర్ షోను రూపొందించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కాకతీయుల ఘన చరిత్రకు ప్రతీకగా నిలిచిన వరంగల్ నగరంలో పర్యాటక, సాంస్కృతిక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. పునరుద్ధరించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ నగర ప్రజలకు సేదతీరే ఆహ్లాదకర ప్రదేశంగా, సందర్శకులకు చారిత్రక అనుభూతిని కలిగించే పర్యాటక కేంద్రంగా రూపుదిదు ్దకుందని తెలిపారు .పునరుద్ధరణలో భాగంగా గార్డెన్ సుందరీకరణ, పచ్చదనం, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు మంత్రి వివరించారు. కాకతీయుల కళా వైభవం, నిర్మాణ నైపుణ్యం, సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చేరవేసేలా ఇలాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.వరంగల్ చారిత్రక, సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రపంచానికి చాటడంతో పాటు పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా నగరంలోని పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. చరిత్రను కాపాడుతూ ఆధునిక సదుపాయాలను జోడించడం ద్వారా వరంగల్‌ను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గార్డెన్స్ దశాబ్ద వేడుకలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ఇందు గార్డెన్స్ దశాబ్ద వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందు గార్డెన్స్ యజమాని, సీనియర్ కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డిలు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ వేడుకల కోసం పట్టణంలో ఇందు గార్డెన్స్ నిర్మించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా తన మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# తిర్మన్‌పల్లి శివారులో కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

12 మంది అదుపులోకి..

వాహనాలు, నగదు, కోడిపందేల కత్తులు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిర్మాన్‌పల్లి గ్రామ శివారులో గల ఇటుక బట్టీ ప్రాంగణంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ కామారెడ్డి వారి సహకారంతో సదాశివనగర్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడిపందేలు నిర్వహిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 09 ద్విచక్ర వాహనాలు, 03 కార్లు, 11 మొబైల్ ఫోన్లు, రూ.45,050 నగదు, 65 కోడిపందేల కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చట్టవిరుద్ధంగా కోడిపందేలు, జూదం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.



## స్వతంత్ర సమరయోధుల స్మరణ కోసమే హర్ ఘర్ తిరంగా
## ప్రతి ఇంటి పై జాతీయ జండా ఎగరవేయాలి

కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలపై సాధించిన స్వాతంత్ర్యాన్ని నేటి తరం వారికి గుర్తు చేస్తూ రెపరెపలాడే జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జండా ఆవిష్కరణ చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిపై జాతీయ జండా ఎగురవేసి దేశభక్తి నీ చాటుకోవాలని అన్నారు.



# జైల్ బరోతో దద్దరిల్లిన కామారెడ్డి

అడుగడుగునా పోలీసుల అరెస్టులు తీవ్ర ఉద్రిక్త పరిస్థితి

కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారీ ప్రదర్శన

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లేబర్ కోర్డుల రద్దు పాత కార్మిక చట్టాల అమలు కోసం వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం శాంతియుతంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జైలు బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, అరుణ్ ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేంద్ర ప్రభుత్వానికి కామారెడ్డి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని తేటతెల్లమైందన్నారు. ఈ దేశంలో రైతులు కార్మికులు ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఆ హక్కులు కోల్పోయే విధానాలు అమలు చేసేవే లేబర్ కోడులన్నారు. భారత రాజ్యాంగాన్ని హాజరు పరిస్థితి దానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల నుండి 85 ఏళ్ల ముసలి వాళ్ళని సైతం చట్టాన్ని ధిక్కరిస్తున్నారు అనే సాకుతో నరహత్యలకు పాల్పడుతుందన్నారు. ఒకపక్క రాముని పేరుతో దేవుడు గుళ్లను దోపిడీ చేస్తూ మరోపక్క ప్రజల ప్రాణాలు తీస్తూ దేశాన్ని అంబానీలకు దేశ సంపదను భూమిని భూమిలో ఉన్న ఖనిజ సంపదనం దోచిపెడుతుందని దానికి అడ్డుగా ఉన్న ప్రశ్నించిన మేధావులు ప్రజలపై దేశద్రోహం కేసులు పెడుతూ భారత పౌరులపై భారత పౌరులను ఉపయోగించి హత్యలు చేయిస్తుందని విమర్శించారు. ఇప్పటికే భారత ప్రభుత్వ ఆస్తులు సగానికి పైగా అమ్మేసి భారత రాజ్యాంగం రద్దుకు కుట్ర జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్త నరసింహులు, వెంకటి, సిఐటియు నాయకులు రాజనర్సిం, ముదాం అరుణ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్ల మోహన్, మున్సిపల్ యూనియన్ నాయకులు మహబూబ్, నర్సింగరావు, సంతోష్, దీవెన శివ, రాజవ్వ, అంగన్వాడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబాయమ్మ, ఇందిరా, లక్ష్మి, ఆశ యూనియన్ నాయకులు రాజశ్రీ, మమత, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాల్నర్సు, మాచరెడ్డి బాలనరు స్వామి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.




## భవానిపేట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భవానిపేట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంద గోవిందా రెడ్డి మాతృ మూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, వారితో పల్వాంచ మండల అధ్యక్షులు బొంబోతుల రాజా గౌడ్,కుంభల రవి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి విద్య సాగర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్ రావు, సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, గ్యార సాయిలు, మండల నాయకులు పైడకుల రాములు, గంగా రెడ్డి, రమేష్ గౌడ్, రాజానర్సు, బాల గౌడ్ నర్సింలు, యూత్ అధ్యక్షులు దేవరాజ్, ప్రశాంత్ రెడ్డి, ఆకు రాజాం, నరేష్, రంజిత్, సాయి గౌడ్, శ్రీనివాస్, ఎల్లారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి

## ఓటర్ల వివరాల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) కామారెడ్డి జిల్లాలో విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.

జిల్లాలోని జుక్కల్, యెల్లారెడ్డి, కామారెడ్డి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 796 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 6,96,006 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల ముద్రణ, పంపిణీ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**నియోజకవర్గాల వారీగా వివరాలు:**

జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గం: 2,06,343 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయింది. ఇప్పటివరకు 90.27 శాతం వివరాల డిజిటైజేషన్ పూర్తయింది. యెల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం: 2,28,503 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయింది. 90.17 శాతం వివరాల డిజిటైజేషన్ పూర్తయింది. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం: 2,61,160 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయింది. 83.96 శాతం వివరాల డిజిటైజేషన్ పూర్తయింది.

**జిల్లా స్థాయి గణాంకాలు:**

జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,96,006 మంది ఓటర్లు ఉండగా, అందరికీ ఎన్నికల ఫారాల ముద్రణ, పంపిణీ 100 శాతం పూర్తయింది. ఇప్పటివరకు 6,11,568 ఎన్నికల ఫారాలు, అంటే 87.87 శాతం డిజిటైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 796 మంది బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణను పూర్తిగా పొందారు. 84,438 ధృవీకరణ కాని ఎన్నికల ఫారాలు నమోదు చేసినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, ఇప్పటికే మరోచోట నమోదు అయిన వారు, గైర్హాజరైన ఓటర్లు తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వర్గీకరణలను స్పష్టంగా నమోదు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం ప్రతి ఓటరు మరోసారి తమ పేరు, చిరునామా, వయస్సు, ఇతర ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. తమ వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా, పేరు లేకపోయినా లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నా, నిబంధనల ప్రకారం సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సవరణలు, అభ్యంతరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ప్రతి ఓటరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం సరిచేసే ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహి స్తున్నామని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలిప్రతి ఓటరు తమ ఓటరు జాబితాలోని పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుంచి బూత్ స్థాయి అధికారులు సేకరించిన వివరాలను విధివిధానాల ప్రకారం డిజిటైజ్ చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకతను నిర్ధారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# చదువుకున్న బడికి తిరిగి వచ్చి... జ్ఞాపకాల ఒడిలో మునిగిపోయిన షబ్బీర్ అలీ

**తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన కామారెడ్డి ముద్దుబిడ్డ**

**పాత భవనం కూల్చే ముందు క్లాస్‌రూమ్‌లో కూర్చొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న ప్రభుత్వ సలహాదారు.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఒక మనిషి జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా... తనను తీర్చిదిద్దిన పాఠశాల జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేడు.
అందుకు నిదర్శనంగా నిలిచారు కామారెడ్డి ముద్దుబిడ్డ, మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.
తాను విద్యనభ్యసించిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించిన షబ్బీర్ అలీ పాత భవనాన్ని చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు.చిన్ననాటి అడుగులు వేసిన ప్రాంగణం, విద్యాబుద్ధులు నేర్చుకున్న తరగతి గదులు, తనతో కలిసి చదువుకున్న స్నేహితులు... ఒక్కొక్కటి ఆయన కళ్లముందు మెదిలాయి.
పాత భవనాన్ని కూల్చి ఆధునిక వసతులతో నూతన పాఠశాలగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ఆయన పాఠశాలను సందర్శించారు.
తాను చదువుకున్న తరగతి గదిలోకి వెళ్లి కొద్దిసేపు కూర్చొని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆ సమయంలో ఆయన ముఖంలో కనిపించిన భావోద్వేగం అక్కడున్న పూర్వ విద్యార్థులను సైతం కదిలించింది.

## "ఈ బడికి నేను ఏదో ఒకటి చేయాలి..."

తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఆలోచన తనలో ఎప్పటి నుంచో ఉందని షబ్బీర్ అలీ తెలిపారు.
"నేను చదువుకున్న బడి ఇది. ఈ పాఠశాల నాకు కేవలం ఒక విద్యాలయం కాదు... నా జీవితానికి పునాది వేసిన ప్రదేశం.
ఇక్కడి నుంచే నా ప్రయాణం ప్రారంభమైంది. అందుకే ఈ బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటికీ ఉంటుంది" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.
1971లో తాను విద్యనభ్యసించిన ఈ పాఠశాల విద్యార్థులను, పూర్వ విద్యార్థులు కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.
తనతో కలిసి చదువుకున్న మిత్రులను మళ్లీ అదే పాఠశాల ప్రాంగణంలో కలుసుకోవడం తనకు మరపురాని అనుభూతి అని తెలిపారు.

## రూ.5 కోట్లతో ఆధునిక పాఠశాలగా రూపాంతరం:

తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి దృష్టికి పాఠశాల అవసరాలను తీసుకెళ్లి రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు.పాఠశాల భవన అభివృద్ధితో పాటు విద్యార్థులకు నేటి ఆధునిక విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.
అత్యాధునిక ల్యాబొరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ తరగతి గదులు, ఆధునిక విద్యా సౌకర్యాలతో పాఠశాలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన సొంతంగా కూడా ఖర్చు చేస్తూ సహకరిస్తున్నట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం:

ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులతో షబ్బీర్ అలీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తనతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.








చిన్ననాటి అనుభవాలు, పాఠశాలలో గడిపిన రోజులు, అప్పటి ఉపాధ్యాయులు, స్నేహితులతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు.
ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్న పాత స్నేహితుల మధ్య ఆత్మీయత, ఆనందం, జ్ఞాపకాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.
తాను చదివిన పాఠశాల పాత భవనం త్వరలో కొత్త రూపు సంతరించుకోనుండటంతో ఒకవైపు ఆనందంగా ఉన్నప్పటికీ, తన బాల్య జ్ఞాపకాలకు సాక్ష్యంగా నిలిచిన పాత భవనాన్ని వీడాల్సి రావడం కొంత భావోద్వేగానికి గురిచేసిందని షబ్బీర్ అలీ తెలిపారు."భవనం మారుతుంది... కానీ ఈ బడి నాకు ఇచ్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మారవు" అన్న ఆయన మాటలు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి.

## బడిని మరచిపోని బిడ్డ..

జీవితంలో ఎంత ఎదిగినా తనను తీర్చిదిద్దిన విద్యాలయాన్ని మరచిపోకుండా, అదే పాఠశాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకురావడమే కాకుండా ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు కృషి చేయడం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.తాను చదివిన బడికి తిరిగి వచ్చి... అక్కడి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్న షబ్బీర్ అలీ ప్రయత్నాలు, "చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే" గొప్ప మనసుకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పలువురు అభినందించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కైలా శ్రీనివాస్, మహమ్మద్ ఇలియాస్, పండ్ల రాజు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు మర్యాదగాపూర్వకంగా కలిసిన.

## మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులును వేగవంతం చెయ్యాలికేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని కలిసి, కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ బృందంవరంగల్–మామునూరు విమానాశ్రయ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక ఆమోదం తెలిపినందుకు గాను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారామ్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మేరకు అదిలాబాద్ లోకసభ సభ్యులు గోడెం నగేష్,ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా వన్నాల వెంకటరమణ లతో కూడిన బీజేపీ నాయకుల బృందం న్యూఢిల్లీలో జోర్బాగ్ సాఫదారగంజ్ లోని లికేంద్ర పౌర విమానయాన శాఖ కార్యాలయంలో మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఒక అధికారిక లేఖ అందజేశారు.తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల వాంఛ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని సీతారామ్ నాయక్ పేర్కొన్నారు. తాను మహబూబాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో వరంగల్తో పాటు భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని ఈరోజు ఆ కళ నెరవేరుతుండడంతో తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని లేకలో అజ్మీర స్మరించుకున్నారు. బాధితులు స్వీకరించిన కొత్తలో కేంద్రమంత్రి తో జరిగిన భేటీని గుర్తు చేసుకుంటూ రామ్మోహన్ నాయుడు మేడం నిరాడంబరత అందుబాటులో ఉండే స్వభావం చురుకైన నాయకత్వం స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ పర్యటనకు విచ్చేయవలసిందిగా కేంద్ర మంత్రికి కింజారపు రామ్మోహన్ నాయుడు ను బిజెపి బృందం ఆహ్వానించింది. మామునూరు విమానాశ్రయ ప్రాజెక్టు శంకుస్థాపన లేదా అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ ప్రాంత ప్రజలను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి రాక తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిబంధనకు నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం పరిచారు. ఇది ఇలా ఉండగా ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి వెంటనే శ్రీకారం చుట్టాలని ఆదిలాబాద్ లోకసభ సభ్యులు గూడెం నగేష్ కేంద్ర విమానాశ్రయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కోరారు. అలాగే మామునూరు విమానాశ్రయంలో భూములు కోల్పోయిన కుటుంబాలకు సమీప ప్రాంతంలోని ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కేంద్ర మంత్రిని కోరారు.



# బిజెపి ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కర్నె రవీందర్ ను.

**శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన.**

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం ఇటీవల జిల్లా బిజెపి ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కర్ని రవీందర్ ను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ బీజేపీ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ తప్పకుండా తగిన సమయంలో తగిన గుర్తింపు ఇస్తుందని ఆయన అన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు

**అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.. కొంత ఆలస్యం కావచ్చు కానీ అన్యాయం జరగదు**

**రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం -- కాంగ్రెస్ అంటే రైతులు.. రైతులు అంటే కాంగ్రెస్: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని, కొంత ఆలస్యం కావచ్చేమో కానీ ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు.
కామారెడ్డి పట్టణంలోని గోపాల స్వామి ఆలయం సమీపంలోని సొసైటీ కార్యాలయంలో కామారెడ్డి ప్రథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాూజూ) నూతన చైర్మన్‌గా ఎన్నికైన గూడెం శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కామారెడ్డిలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్ల అభినందన సభ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డితో పాటు డైరెక్టర్లను అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు.
పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పటికీ విస్మరించదు" అని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు చేసిన కృషి ఎంతో గొప్పదని, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని ఆయన అన్నారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి తగిన గౌరవం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు.
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంకాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని షబ్బీర్ అలీ అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు."కాంగ్రెస్ అంటేనే రైతులు.. రైతులు అంటేనే కాంగ్రెస్" అని ఆయన పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన చరిత్ర ఉందని, రైతుల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.
రైతులకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలిచి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. రైతులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు.సహకార సంఘాలు రైతులకు మరింత చేరువ కావాలిపి ఏ సి ఎస్ నూతన చైర్మన్, డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని షబ్బీర్ అలీ సూచించారు.సహకార సంఘాలు కేవలం రాజకీయ పదవులు కాకుండా రైతుల సంక్షేమానికి పనిచేసే వేదికలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధిలో పిఏసిఎస్ లు కీలక పాత్ర పోషించాలని అన్నారు.కామారెడ్డి సొసైటీ నూతన






చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గూడెం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని ఆకాంక్షించారు. డైరెక్టర్లంతా సమన్వయంతో పనిచేసి సొసైటీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి , కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, పండ్లరాజు, గుడుగుల శ్రీనివాస్, అజ్మత్ , భరత్,ఎడ్ల రాజిరెడ్డి, రాజా గౌడ్, నవసిలాల్, రమేష్ గౌడ్, అంకం కృష్ణారావు, ఆశ బోయిన శ్రీనివాస్ , గోనె శ్రీనివాస్, భూమని బాలరాజ్, రెడ్డి నాయక్, ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి, మాజీ ఎంపీపీ నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు నాయకులు, ముఖ్య కార్యకర్తలు, గ్రాూజూ నూతన చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, నూతన డైరెక్టర్లు, సహకార సంఘం ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించిన సునీల్ రావు

కరీంనగర్ ఆగస్టు 10నీలగిరి వార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు బీజేపీ నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సోమవారం తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందిస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఆగస్టు 10 నుంచి 14 వరకు కొనసాగుతుందని తెలిపారు.



# అభిమానికి చిరంజీవి అభినందనలు

మెగాస్టార్ చిరంజీవికి తన అభిమానులంటే ఎంతటి ప్రేమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అభిమానులనే తన కుటుంబంగా భావించే ఆయన.. అవకాశం వచ్చిన ప్రతిసారీ వారి పట్ల తనకున్న ఆప్యాయతను చాటుకుంటూనే ఉంటారు. తాజాగా 'మెగా 158' షూటింగ్ సెట్స్‌లో జరిగిన ఓ అరుదైన, హృదయాన్ని హత్తుకునే సంఘటన ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మెగా 158' షూటింగ్ సమయంలో కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్ మెగాస్టార్ చిరంజీవి దృష్టిని ఆకర్షించాడు. ఆయన పనితీరును గమనించిన చిరంజీవి.. నివాస్‌తో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా అతడి వ్యక్తిగత విషయాలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడు నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని చెప్పడంతో పాటు.. చరణ్‌పై ఉన్న అభిమానంతో తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అనే పేరు పెట్టినట్లు చిరంజీవికి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించడమే కాకుండా.. తన కుటుంబంపై ఓ సాధారణ టెక్నీషియన్ చూపిస్తున్న అభిమానానికి భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా చిరంజీవి నివాస్ కుటుంబాన్ని తన ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ఆహ్వానం ఆ కుటుంబానికి ఊహించని ఆనందాన్ని కలిగించింది. చిరంజీవి ఆహ్వానం మేరకు నివాస్ తన కుటుంబంతో కలిసి ఆయన ఇంటికి వెళ్లారు. అక్కడ వారికి మరో మధురమైన సర్‌ప్రైజ్ ఎదురైంది. మెగాస్టార్‌తో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా నివాస్ కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు. చిన్నారి జస్వంత్ రామ్ చరణ్‌తో చరణ్ ఆప్యాయంగా మాట్లాడారు. నివాస్ కుటుంబ సభ్యులతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలు దిగారు. మెగా ఫ్యామిలీతో గడిపిన ఈ అరుదైన క్షణాలు ఆ అభిమాని కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా మారాయి. ఓ సాధారణ టెక్నీషియన్ కుటుంబానికి చిరంజీవి, రామ్ చరణ్ ఇచ్చిన గౌరవం, చూపించిన ఆత్మీయత ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల

నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.






# టాక్సిక్‌ను సక్సెస్ ఫుల్‌గా తీసి చూపా

'టాక్సిక్' ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు. ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ఈవెంట్‌లో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.

# వారణాసి హన్మంతుడిగా రామ్‌చరణ్ ?



దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్‌ఆర్‌ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మహేశ్‌బాబు కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందుతున్న 'వారణాసి'లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ స్థాయిలో అడ్వెంచర్, యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పలు కాలాలను, విభిన్న ప్రపంచాలను కలిపి రాజమౌళి సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. 'వారణాసి' కథలో త్రేతాయుగానికి సంబంధించిన కీలకమైన ఎపిసోడ్ ఉంటుందని, ఆ భాగంలో మహేశ్‌బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో ఆసక్తికరమైన అంశం తెరపైకి వచ్చింది. శ్రీరాముడి పాత్రలో మహేశ్‌బాబు కనిపించే ఎపిసోడ్‌లో హనుమంతుడిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మొదట హనుమంతుడి పాత్ర కోసం మరో నటుడి పేరు వినిపించినప్పటికీ, ఈ పాత్రకు కావాల్సిన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ దృష్ట్యా రామ్ చరణ్ అయితే మరింత ప్రభావవంతంగా ఉంటుందని రాజమౌళి భావిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. 'ఆర్‌ఆర్‌ఆర్'లో అల్లూరి సీతారామరాజుగా చరణ్‌ను అద్భుతంగా ఆవిష్కరించిన రాజమౌళి.. క్లైమాక్స్‌లో ఆయనను రాముడి రూపంలో చూపించిన విధానం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అదే దర్శకుడు 'వారణాసి'లో చరణ్‌ను హనుమంతుడి పాత్రలో చూపిస్తే అది సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా మారుతుందని అభిమానులు భావిస్తున్నారు.

# ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బడ్జెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. భారీ విజువల్స్, పురాణ నేపథ్యం, విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. 'ఇంద్రపుత్ర' రెగ్యులర్ షూటింగ్‌ను అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ను పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు.ఈ సినిమా కేవలం ఒక కథతో ముగిసిపోయే ప్రాజెక్ట్ కాదని తెలుస్తోంది. మేకర్స్ రూపొందించనున్న మైథలాజికల్ యూనివర్స్‌లో 'ఇంద్రపుత్ర' మొదటి అధ్యాయంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా తర్వాత ఇదే ప్రపంచంలో మరిన్ని కథలు, పాత్రలతో సినిమాలు తెరకెక్కించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్‌తో కలిసి నిర్మాణ బృందం భారీ స్థాయిలో రూపొందిస్తోంది. కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం కథ, ప్రీ-ప్రొడక్షన్ పనులను పూర్తి చేసే దిశగా చిత్ర బృందం ముందుకు సాగుతోంది.




